RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి61 పేజీలు 04 శుక్రవారం 15 ఆగస్టు 2025



## మరో మూడురోజులు భారీ వర్షాలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో మరో మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాన్ని ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆదనుకొని ఉన్న అల్పపీడన ప్రాంతం కొనసాగుతుందని..దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. దక్షిణదిశగా వొంగి ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తాంధ్ర మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు కురిసే పడే సూచనలున్నాయని వివరించింది

## కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయండి

మన సాక్షి గొంతుక డెస్క్ బిల్లులు రాకపోవడంతో పనులు చేసిన కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తనని కలిసి వారి పరిస్థితిని వివరించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మన ఊరు- మన బడి కార్యక్రమం కింద సివిల్ పనులు పూర్తయ్యాయని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దీనిని ధృవీకరించారని పేర్కొన్నారు. రాష్ట్రం అంతటా మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పూర్తయిన సివిల్ పనులకు పెండింగ్ బిల్లులు రూ.361.350 కోట్లు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.





## 'రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ విధానం తెస్తాం'

మన సాక్షి గొంతుక డెస్క్ ఎంపీ పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేస్తే ఎన్నికలకు బ్యాలెట్ పేపర్ల విధానంలో నిర్వహిస్తామంటూ తెలంగాణ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అసలు ఈవీఎంల విధానాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ కదా అని ఆయన గుర్తు చేశారు. వాళ్లు తెచ్చిన విధానాన్ని వాళ్లే వ్యతిరేకిస్తున్నారిన చెప్పారు. దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీకి వ్యవస్థలపై నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని రఘునందన్ వ్యాఖ్యానించారు.

## 30 ఏళ్ల చరిత్రను తిరగరాశాం



మన సాక్షి గొంతుక డెస్క్ గెలుపుపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయి. అందుకే ఏకంగా 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగలిగారు అని ఆయన అన్నారు. ఇంకా 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ బాక్స్‌లో ఓటర్లు స్లిప్పులు వేసిన విధానం, ప్రజల ఉద్దీపన చూసి మేం ఆశ్చర్యపోయాం అని చంద్రబాబు తెలిపారు. అలాగే, చంద్రబాబు పార్టీ నేతలకు పిలుపునిస్తూ ఈ గెలుపు ప్రజల నమ్మకానికి సూచిక. ప్రతీ నాయకుడు బయటికి వచ్చి మాట్లాడాలి. ప్రజల్లో చైతన్యం కలిగించేలా ఈ విజయం నేపథ్యంలో స్పందించాలి అని సూచించారు. పులివెందులలో ప్రజలు గత 30 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా స్వేచ్ఛగా ఓటేశారు. ఇది మనందరికీ గర్వకారణం అని అన్నారు.

## సీఎస్ పదవీ కాలం మరో 3 నెలల పొడగింపు



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారంఆయన పదవీ కాలాన్ని పొడిగించడానికి సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు పదవీ కాలాన్ని పొడిగించాలంటూ కేంద్ర శిక్షణ, సిబ్బంది వ్యవహారాలశాఖ (డీఓపీటీ)కి లేఖ రాసినట్లు సమాచారం. నిజానికి రామకృష్ణారావు ఐఏఎస్ అధికారిగా ఈ నెల 31న పదవీ విరమణ చేయబోతున్నారు. అదే రోజు సీఎసగా ఆయన పదవీ కాలం ముగియనుంది.

## సర్కారు ఆగస్టు 15 కానుక

## ఇక బస్సెక్కితే మహిళలకు ఫ్రీ



మన సాక్షి గొంతుక డెస్క్ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ శుక్రవారం నుంచి స్త్రీ శక్తి పథకం అమలుకు సిద్ధమవుతోంది. స్త్రీలకు పంద్రాగస్టు కానుకగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తోంది. ఇక బాలికలు,స్త్రీలు, ట్రాన్స్‌జెండర్లు జీరో ఫేర్ టిక్కెట్‌తో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లి రావచ్చుస్త్రీలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు జీరో ఫేర్ టిక్కెట్ జారీ చేస్తారు. స్త్రీ శక్తి టిక్కెట్లపై తాము ప్రయాణించే దూరానికి టిక్కెట్ చార్జీ ఎంతవుతుందో ఆ మొత్తం ముద్రించి ఉంటుంది. దానికింద ప్రభుత్వ రాయితీ అంతే మొత్తాన్ని పేర్కొంటారు. చివరన టిక్కెట్ ఛార్జీ జీరోగా చూపిస్తారు.దీనివల్ల ప్రభుత్వం నుంచి తాము ఎంత లబ్ధిపొందాం అనేది మహిళలు తెలుసుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది.



## కాంగ్రెస్ అంటేనే కష్టాలు

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ అంటేనే కష్టాలు అని మరోసారి తేలిపోయిందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులకు అండగా ఉండేది.. ఉండబోయేది కేసీఆరేనని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు అన్నివేళల్లో అండగా ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కేసీఆర్ హయాం లో ఎస్సారెస్పీ కాల్వలు నదిని తలపిస్తే ఇవాళ అవి బురద, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



## గూడెంలో గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం గూడెం గ్రామంలో తాటిపల్లి బాలవ%ఽ% కుర్ర రాకేష్ గార్లకి గ్రామ శాఖ సడిమెల బాలయ్య %ఽ% యూత్‌లి గ్రామ శాఖ బందెల పరశురాం లింగంపల్లి ఎలా గౌడ్ జిల్లా కార్యదర్శి చిట్టినేని అంజలి చిట్టినేని అంజన్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లి గంగ దారి రమేష్ జిల్లా ఎస్ఎస్ఎల్ కన్వీనర్‌లి సీనియర్ నాయకులు పాల్గొన్నారులి



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ఆవునూరు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఆవునూర్ గ్రామంలో ఆరు లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నవీన్ మాట్లాడుతూ ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని ఎన్నడూ లేని విధంగా ప్రజా అరోగ్యంపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సీఎం రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి న్యాయం చేస్తున్నారు అని సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్ని లక్ష్మారెడ్డి, నక్కల తిరుపతిరెడ్డి, ఈర్రి బాల్రెడ్డి, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 14 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఆగస్టు 19. 21. 22. 2025 రోజున మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్నాయి.అని సిపిఐ కార్యవర్గ సభ్యుడు జక్కు రాజు తెలియజేశారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్రం నుండి వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొని నాలుగు రోజులు ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను నిర్ణయిస్తారు. మహాసభల నిర్వహణ పెద్ద ఖర్చుతో కూడుకుంది కాబట్టి నిర్వాణ కోసము అభ్యుదయవాదులు సహృదయ చిన్న మధ్యతరహ పారిశ్రామిక వార్తలు ప్రజలు నిధులు అందించి హృదయపూర్వక మైన సహకరణ అందించగలరని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా తెచ్చిన మూడు రైతు చట్టాలను కార్మికుల హక్కుల హరించే 4 కార్మిక కోడ్లను విద్య ను కార్పొరిటికరణ చేసే కుట్రలో భాగంగా హనుమకొండ జిల్లా నడికుడ మండలం గ్రామంలో ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ కార్యవర్గ సభ్యులు జక్కు రాజ్ గౌడ్, నకిర్త ఓదేలు సిపిఐ మండల కార్యదర్శి ఇల్లందులో రాములు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు లంకదాసర అశోక్ రైతు నిరంజన్ కుమ్మరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వార్2 విడుదలకు ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంబరాలు




స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 14, (మనసాక్షి గొంతుక) :స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో గురువారం వార్2 సినిమా విడుదల రోజున ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అభిమానులు థియేటర్ వద్ద కేకలు, చప్పట్లతో సందడి చేస్తూ సినీ వేడుకను పండుగలా మార్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చేపూరి కార్తీక్, ఉపాధ్యక్షులు వడ్లకొండ శివ గౌడ్, కోశాధికారి సిహెచ్ రాజేందర్, డి నాగరాజు, శ్రీకాంత్, ప్రశాంత్, నాగరాజు, భాను గౌడ్, ఎల్ రమేష్, అశోక్, సునీల్, రమేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా సరఫరా చేయకపోవడం దారుణం

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 14 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రైతానికి సరఫరా చేసే యూరియా పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ తెలంగాణ రైతాంగం జీవితాలతో చెలగాటమాడుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యుల సమావేశానికి హాజరైన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రానికి ఈ ఖరీఫ్ సీజన్లో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా అందుకు తగ్గట్టు కాకుండా తక్కువ సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఇబ్బందులు పాలు చేస్తోందని, ఇప్పటికీ వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం చేయాల్సిన అన్ని రకాల ప్రయత్నాలు చేసి చివరకు రైతాంగం చేతిలో చావు దెబ్బ తిని భారత దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి వారు తెచ్చిన నల్ల చట్టాలను ఉపసంహరించుకున్న సంగతి దేశ ప్రజలు,దేశ రైతాంగం ఇంకా మరచి పోలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తెలంగాణకి ఇవ్వాల్సిన యూరియాను తక్షణమే సరఫరా చేయాలని అందుకు తెలంగాణలో చెందిన ఎంపీలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దగ్గరకు వెళ్లి రాష్ట్ర రైతాంగ పరిస్థితి వివరించి మనకు ఇవ్వాల్సిన యురియాను సాధించే దిశగా ముందుకు వెళ్లాలని లేకపోతే తెలంగాణ ప్రజలు తెలంగాణ రైతాంగం బిజెపి పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఆయన వెంట రైతు నాయకులు ఊదర వెంకన్న కొమర్రాజు వెంకట్ పరికే భరత్ చింతకుంట్ల సైదులు ఎస్ కే సయ్యద్ కటిక అల్లాచారి కుమ్మరి కుంట వెంకటేశ్వర్లు దస్తగిరి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భయానక విభజన సంస్మరణ దినం




మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్ )బిజెపి మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో విభజన గాయాల స్మారక దినం సందర్భంగా దేశ విభజన సమయంలో నెలకొన్న భయానక పరిస్థితుల్లో ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ ముత్యంపేట గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంఘని రవి. సామ మైపాల్ రెడ్డి .పన్నాటి మల్లేశం. కోన శ్రీనివాస్. సంత శ్రీకాంత్ రెడ్డి. పొన్నగంటి గౌతం. పొన్నగంటి రాఘవేంద్ర. అరవింద్. ఆంజనేయులు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## నేతాజీ యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్)మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో నేతాజీ యూత్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా సభ్యుల సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షులుగా తడుక అరవింద్, ఉపాధ్యక్షులు గా పెడవెల్లి భాను ప్రసాద్, కార్యదర్శి గా పొనగంటి విష్ణు వర్ధన్, సలహాదరూలుగా చెట్పల్లి చక్రదర్, ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా కుక్కల మధు, కడువా మనోజ్, గడ్డం రాజు, వొళ్ళల శ్రీను, యాళ్ల అనిల్, గడ్డం సాయిరాం, దారం భగత్, గణేష్,గుండేటి భగత్,కడువా మధు, ముత్యపు మధు, బత్తిని తరుణ్,మర్రి శ్రీకాంత్, అన్నారపు నితిన్, గుండేటి కిరణ్, గౌరపల్లి మనోజ్, ముదిగొండ కృష్ణ, రోహిత్, నేరెళ్ల శేఖర్,మర్రి మనోజ్,గుర్రం మనోహర్, మనోజ్ నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.




## ఘనంగా శ్రీనిధి జూనియర్ కళాశాల ఫ్రెషర్ పార్టీ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్శ్రీనిధి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మధిర పట్టణంలో గురువారం వర్తక సంఘం కల్యాణ మండపంలో ఘనంగా ఫ్రెషర్ పార్టీ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ రమేష్,కరస్పాండ్ అనిల్ నెహ్రూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీనిధి జూనియర్ కళాశాల గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్,కరస్పాండ్ అనిల్ నెహ్రూలు మాట్లాడుతూ భవిష్యత్తులో సాఫ్ట్వేర్ అనే పదాన్ని తగ్గించాలని,పది మందికి ఉపాధిని కల్పించేలా చదవాలని ముఖ్యంగా చదువు అందరిది అని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండేలా చేస్తుందని,ముఖ్యంగా విద్యార్థులు ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్,ట్విట్టర్ లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు.అమ్మాయిలు డిఫెన్స్ రంగం వైపు దృష్టి సాధించి మంచి జీతంతో పాటు దేశ సేవ చేసిన వారు అవుతారని అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమోటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి చైర్మన్ దొండపాటి,ఖమ్మం మేయర్ నీరజ.

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, సుజాతల కుమార్తె వివాహ సందర్భంగా డిసిసిబి చైర్మన్ దొండపాటి,ఖమ్మం మేయర్ నీరజ,పలువురు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సోయం రఘు,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు,మడుపల్లి గోపాలరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పుల్లయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు,మంకెన రమేష్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ చావ అరుణకుమార్,వంకాయలపాటి లచ్చయ్య,అంబటి వెంకటి, ఆలస్యం బసవయ్య ,గ్రామ కార్యదర్శి చిరంజీవి,వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ కృష్ణారావు,డాక్టర్ వేణు,ఏఎన్ఎంలు సుజాత,పావులూరి మల్లికార్జునరావు,నన్నకగోపాలరావు,షేక్ మదర్ సాహెబ్,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 విజయ్ భాస్కర్జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం లోని పాలవాయి గ్రామము లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం దగ్గర వన్ ఫర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యా వరణ పరి రక్షణ లో భాగంగా మొ క్కలు నాటడం జరిగింది. కార్య క్రమ ము ఉద్దేశించిసంస్థఅధ్యక్షురాలుమాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత మానవ కోటి మనగడకు ప్రాణావాయువు చెట్లనుండే వస్తుంది కావున చెట్టు లేనిదే మనం లేము అన్నారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. పచ్చని చెట్లు ప్రగతి కి మెట్లు పచ్చధనం-పరిశుభ్రత చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం. ఇ లాంటి కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థ కు ధన్యవాదములు అని అన్నారు.ఈ కార్య క్రమం లో వన్ ఫర్ వన్ సంస్థ అధ్యక్షురాలు .సులామితమ్మ, పంచాయ తీ కార్యదర్శి ఖాజమీర్ ఏఎన్ఎంఐ మనోహర మ్మ మాజీ ఎంపీటీసీ రాముడు హనుమన్న, మనోజ్, రమేష్ ప్రసాద్ మరియు ఆశ వర్కర్స్ పద్మమ్మ సరోజమ్మ గ్రామస్తులు రత్నం యాకోబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గత మూడు రోజులుగా మంచి నీరు లేక అవస్థలు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం మల్లారం గ్రామంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక మల్లవరం గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు మరమ్మతు పైప్ లైన్ పగలడంతో ఇబ్బందిగా మారింది.గ్రామంలో భగీరథ నీరు రాకపోతే అత్యవసర నీటి వినియోగం కోసం గత వేసవి సీజన్లో అనాలోచితంగా వేసిన బోర్ నీరు రాకపోవడంతో నిరూపయోగంగా ఉంది. అధికారులు చర్యలు తీసుకొని గ్రామానికి త్రాగు నీరు వచ్చేలా చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు

## పోతుగల్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు అనమేని రాజు ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు మామిండ్ల ఆంజనేయులు, మెరుగు కిరణ్ కుమార్, గ్రామయూత్ అధ్యక్షులు కేసుగాని చంద్రమౌళి, పోతుగల్ గ్రామ మహిళా విభాగం అధ్యక్షులు కేసుగాని సంతోష, కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల కష్టాలు తీర్చే నాయకుడు అంటూ ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేశారు.

# రైతుల పండించిన ప్రతి గింజను కటింగ్ లేకుండా కొనుగోలు చేపించే బాధ్యత ఎమ్మెల్యే రాజన్నది



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం. చిన్న కేశవస్వామి గుడి కోసం 10 లక్షల రూపాయలు ఇస్తున్న ఎమ్మెల్యే ఏం ఎస్ రాజ్ ఠాగూర్ పాలకుర్తి గ్రామంలో లో దాదాపు 03కోట్ల 40 లక్షలతో అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల నాయకులతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ కలిసి శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ రైతుల కోసం రెండు లారీల యూరియా ను పాలకుర్తి మండలానికి పంపియడం జరిగింది 10 లక్షల ఆరోగ్యశ్రీ తో పాటు ఖర్చు ఎక్కువ అయినట్లయితే ఎల్ఓసి ఇస్తున్నాం పాలకుర్తి గ్రామం కి ఆర్టిసి బస్సు లేక ప్రజల కోరిక మేరకు దీపు మేనేజర్ గారితో



మాట్లాడి రేపటినుండి పాలకుర్తి గ్రామానికి అక్క చెల్లెల కోసం బస్సు పంపించే విధంగా చేయాలి అంటే వెంటనే స్పందించి రేపటినుండి బస్సు పంపిస్తామని దీపు మేనేజర్ గారు చెప్పడం జరిగింది డి ఎం ఎఫ్ టి 13 పనులకు 65 కోట్ల తో పాలకుర్తి గ్రామంలో 5 లక్షల చొప్పున 13 సిసి రోడ్స్ సి ఆర్ ఆర్ ఎస్ సి కాలనీలో రోడ్ల నిర్మాణం 40 లక్షలతో 15 సిసి రోడ్స్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల సంఖ్య 01 15 లక్షలతో సీసీ రోడ్అవైలబుల్ గ్రాండ్స్ పనుల సంఖ్య 01 50 లక్షలతో తహసిల్దార్ కార్యాలయంసి ఆర్ ఆర్ సంఖ్య ఒకటి 85 లక్షలతో బొక్క రాజంపల్లి బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమం పాలకుర్తి అభివృద్ధి శంకుస్థాపన పనులకు మొత్తం 3 కోట్ల 40 లక్షలుకళ్యాణ లక్ష్మి 3 చెక్కులు 300,348 విలువ గల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రతి రైతు పండించిన గింజను కటింగ్ లేకుండా కొనుగోలు చేయిస్తాను: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్సన్న వడ్లకు అదనంగా ?500 బోనస్ ప్రకటించిన ఎమ్మెల్యే పాలకుర్తి గ్రామానికి చెందిన 37 మందికి తెల్ల రేషన్ కార్డుల మంజూరుపాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ గ్రామంలో గురువారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన గ్రామానికి చెందిన పేద మరియు అర్హులైన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద మొత్తం రూ. నాలుగు లక్షల 424 రూపాయిల విలువైన చెక్కులను 4 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇది పేద ప్రజలకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు ముఖ్యమైన అడుగు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల వరకూ పారదర్శకంగా, వేగంగా చేరేలా చూడటం నా బాధ్యత" అని పేర్కొన్నారు. అలాగే, గ్రామానికి చెందిన 49 మంది అర్హులైన కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అంతేకాక, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతుల సంక్షేమం పట్ల తమ నిబద్ధతను మరోసారి హైలైట్ చేస్తూ, సన్న వడ్లకు ?500 బోనస్ ను ప్రకటించారు. రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజను కటింగ్ లేకుండా కొనుగోలు చేయించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే రాజన్న లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఎమ్మెల్యే అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.3 కళ్యాణ లక్ష్మి %ం% పథకాల్లో రూ.300,348 లక్షలకుపైగా చెక్కుల పంపిణీసన్న వడ్లకు అదనపు బోనస్ ?500తక్కలపల్లి గ్రామానికి 49 తెల్ల రేషన్ కార్డులురైతులకు న్యాయమైన ధరకే ధాన్యం కొనుగోలు హామీ ఈ కార్యక్రమంలో అధికారులు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ గడ్డం తిరుపతి సూర సమ్మయ్య.. బయ్యపు మనోహర్ రెడ్డి. పరిషవేణి శ్రీనివాస్. సునీల్ రావు.పార్టవివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు

# ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలి.

## వైయస్సార్ పార్టీ నాయకులు రోడ్డు ప్రవీణ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం తెలంగాణలో వైయస్సార్ ను జగన్మోహన్ రెడ్డి అభిమానించే ప్రతి నాయకుడు పులివెందులలో ప్రజాస్వామ్యం ఉన్నదా లేదా వైయస్సార్ నాయకులు బొడ్డు ప్రవీణ్ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లొప్రతి ఒక్క టిడిపి నాయకుడు రౌడీయిజం చేసుకుంటూ ఎలక్షన్ లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పులివెందులలో పోలింగ్ బూత్ లో ఏజెంట్ లేకుండా చేసి ఎలక్షన్లను జరపడం ఒక పులివెందులలోనే జరిగిందని వైయస్సార్ అభిమానులు జగన్ మోహన్ రెడ్డిని అభిమానించే కార్యకర్తలు టిడిపి జెడ్పిటిసి ఎన్నికలు గెలిచామని ఆనందపడుతుందో మేధావులు రాజకీయ నాయకులు ఒక ఆశ్చర్యానికి గురైన టువంటిరోజు ఎన్నికలు ఇదే విధంగా కొనసాగితే ప్రజాస్వామ్యం ఏమైపోతుందని పులివెందుల ఎలక్షన్లు చూసినటువంటి ప్రజలు సోషల్ మీడియా చర్చగా మారిందని ఈ ఎన్నికలు, పోలీసులు అడ్డం పెట్టుకొని పోలింగ్ జరపడం మంత్రి కూడా పోలింగ్ బూత్ కి వెళ్లి ఏ విధంగా ఓట్లు వేయించిండో ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు రప్పించి ఓటర్ లిస్ట్ తీసుకొని ప్రజల నుంచి ఓటర్ లిస్టు గుంజుకొని వారు సొంతగా ఓట్లు వేసుకోవడం చూసిన ప్రతి నాయకునికి అర్థమైంది ఈ విధంగా దౌర్జన్యం చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం మంచి పద్ధతి కాదని తెలుగు రాష్ట్రాల ప్రజలుభావిస్తున్నారని చంద్రబాబు అంటేనే వెన్నుపోటు చంద్రబాబు అంటేనే ఒక మోసం చంద్రబాబు అంటేనే ఒక కుట్ర అని ప్రజలకు అర్థమైంది పులివెందులలో ఓట్లు వేయకుండా గెలిచిన మని నాయకులు సంబరపడే నాయకులు రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డి పాలన వస్తుంది ఇలాంటి జరిగినవన్నీ నాయపరంగా తగిన చర్యలు ఉంటాయని దీనికి పాల్పడినటువంటి వ్యక్తులపైన కఠినమైన చర్యలు తీసుకుంటారని ఒక వైఎస్ఆర్ బిడ్డ మా జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ఆశీస్సులు ఉంటాయని అన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న లింగం దన వాగు






షాద్‌నగర్, ఆగస్టు 14 మన// సాక్షి// గొంతుక//కేశంపేట మండలం లింగం దన గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు పొంగిపొర్లుతున్నాయి. చెరువుల నీరు వాగుల వెంట ఉధృతంగా ప్రవహిస్తూ, గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న వాగు వద్ద భారీ నీటి ప్రవాహం ఏర్పడింది. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నివాసితులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారు.చెరువులు అలుగు మారం కావడంతో గ్రామ పెద్దలు, రైతులు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాగుల పక్కన ప్రజలు సంచరిస్తూ వర్షం తెచ్చిన సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండెల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గత మూడు



రోజుల వర్షాల కారణంగా లింగం దన వాగు ఈ ఏడాది మూడోసారి ప్రవహిస్తోంది. భూగర్భ జలాలు పెరగడంతో బోర్లలో నీరు సమృద్ధిగా లభిస్తోంది. దీంతో రైతులు సంతోషంగా ఉన్నారు" అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువకులు, చిన్న పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, పెద్ద చెట్ల కింద నిలబడకూడదని, పాత ఇండ్ల సమీపంలో నివసించకూడదని హెచ్చరించారు.లింగం దన యువ నాయకులు నరేష్ మాట్లాడుతూ %-% "వర్షాలు గ్రామానికి జీవం పోశాయి. చెరువులు నిండడంతో పంటల పట్ల రైతుల నమ్మకం పెరిగింది. ఈ సీజన్‌లో మంచి దిగుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. వర్షాకాలంలో రహదారులపై జారి పడే ప్రమాదం, చెరువులు%-%వాగుల్లో మునిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఎవరూ నిర్లక్ష్యం చేయరాదు" అని సూచించారు.



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామంలో డి ఎం ఎఫ్ టి, మరియు సిఆర్ఆర్, ఎస్సీ కాలనీ కాలనీలో రోడ్స్ మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సి ఆర్ ఆర్ మూడు కోట్ల 35 లక్షల 8 వందల పది మూడు తో వివిధ అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలు చేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ కొత్తపల్లి గ్రామంలో 18 మందికి తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేసిన గౌరవ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ గత 25 సంవత్సరాల నుండి లేని అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో రామగుండం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తాం ఎం ఎస్ రాజ్ ఠాకూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అదే విధంగా చేస్తున్నాం ఎమ్మెల్యే ఏం ఎస్ రాజ్ ఠాగూర్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు అధికారులు తదితరులు ఉన్నారు



# మరకత శివాలయంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో గురువారం మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి ఎంపీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఎంపీ మాట్లాడుతూ మరకత లింగాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, శివయ్య దీవెనలతో ప్రజలంతా చల్లగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్టు తెలియజేశారు. మరల కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకుంటానని ఎంపీ చెప్పారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, ఈర్లపల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 14 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)ధర్మపురిలో గోదావరి నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని సందర్శించారని తెలిపారు.ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృశ్య గోదావరి యొక్క నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది కావున గోదావరి నది యొక్క ప్రవాహాన్ని చూడడానికి, నదిలో దిగడం గాని నది వద్ద సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున నది వద్దకు వెళ్ళకూడదని ప్రజలకు సూచించారు. ప్రజలు నీటి ఉధృతిని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆలయ అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు.ఎస్పీ వెంట ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి,ఎస్.ఐ ఉదయ్ కుమార్,ఆలయ చైర్మన్ రవీందర్,ఈవో శ్రీనివాస్,ఎంఆర్ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# ఇందిరా మహిళా శక్తి మిషన్ పై శిక్షణ కార్యక్రమం

మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ల శ్రీనివాస్)మల్యాల మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం జరిగిన గ్రామా సంఘాల పాలకవర్గ సభ్యులకు మరియు విఓఏలకు ఇందిరా మహిళా శక్తి మిషన్ అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా ప్రతి మహిళా సంఘం లో ఉండే విధముగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు సంఘంలో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలు ఏర్పాటు చేయడం లేక ఇదివరకే ఉన్న సంఘంలో చేర్పించడం తో పాటు కిశోర బాలికలు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలను కూడా సంఘం గా ఏర్పాటు చేయడం మరియు పొదుపులు జమ చేసుకునే అలవాటు చేసుకునే విధముగా తయారు చేయడం దివ్యంగుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి భరోసా కల్పించడం అలాగే వృద్ధుల సంఘాలు 60 సంవత్సరాలు పైబడిన మహిళలను సంఘం గా ఏర్పాటు చేయడం వారి స్తోమతకు తగ్గట్టు నెల నెల పొదుపులు జమ చేసుకునే విధముగా వారికి చైతన్యం చేయడం వీరి సంఘం సమావేశం లో తగిన ఆరోగ్య ఇతర సమస్యలు గుర్తించి వారికి తగిన సహాయం కల్పించవచ్చని గ్రామ సంఘాల ప్రతినిధులకు మరియు విఓఏలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎపియం దేవరాజ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉషోదయ మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దేవరాజ్, మండల ఐసిడిఎస్ సూపర్ వైజర్, మండల సమాఖ్య అధ్యక్షులు ఆమని, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి అన్విత, సిబ్బంది సిసి లు కృష్ణమోహన్, చిన్న మల్లయ్య, గంగరాజం, ప్రభాకర్, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మీనారాయణ, అకౌంటెంట్ సరిత, మండలంలోని అన్ని గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు విఓఏ లు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం



షాద్‌నగర్, ఆగస్టు 14 ( మన సాక్షి గొంతుక): హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రఘు దేవరకొండకు సహాయంగా ముందుకొచ్చారు జ్ఞాన తెలంగాణ షాద్‌నగర్ డివిజన్ రిపోర్టర్ మైలారం సుబ్రహ్మణ్యం. రక్తదానం చేసి ప్రాణ రక్షణలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ం"ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి. ఇది కేవలం ఒక దానం కాదు, ప్రాణాలను కాపాడే మానవతా సేవ" అని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతూ, రక్తదానం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో సామాజిక అసమానతలపై ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకునిగా పోరాడిన సుబ్రహ్మణ్యం, ప్రస్తుతం జర్నలిస్టుగా తన కలంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మానవత్వం కోసం ముందుండే ఆయన సేవా భావం ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది.



# పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్‌నగర్, ఆగస్టు 14 (మన సాక్షి గొంతుక)షాద్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహాలు, గృహప్రవేశ శుభకార్యాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, కొందుర్గు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి, కొందుర్గు మాజీ వైస్ ఎంపిపి రాజేశ్ పటేల్, జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, %ఫ్రూాజూ% వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కట్న రవీందర్, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, బీఎస్ సుధీర్, డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, మాజీ సర్పంచులు రెడ్డి నర్సింలు, గోపాల్ నాయక్, గౌస్, మాజీ ఎంపిటిసి మానయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు దర్గా రంచెంద్రయ్య, ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సాపగూడ మాజీ సర్పంచ్ గోవింద్, అశోక్, ఉప సర్పంచ్ శేఖర్, నర్సింలు గౌడ్, కృష్ణయ్య, శివకుమార్ గౌడ్, హారజీవన్, ప్రవీణ్, కోరే రాజు, శ్రీను, సలీం, గాంధీ నగర్ అభిలాష్, కడాలా శ్రీశైలం, రాజు గౌడ్, గణేష్ గౌడ్, శ్రవణ్ గౌడ్, దినేష్ సాగర్, శివ చారి, గుట్ట రాజు, అన్వారీ రాజు, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు పంపిణీ కార్యక్రమం

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా. శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్థానిక అదనపు కలెక్టర్ గారు, మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవం లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పచ్చదనం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడంలో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపుతో భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగరంలో పచ్చని ప్రదేశాలను విస్తరించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బొంత రాజేష్ మహంకాళి స్వామి పాతిపల్లె ఎల్లయ్య నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

# అప్ప జంక్షన్ మన్నెగూడ జాతీయ రహదారి పనులపై సమీక్ష



హైదరాబాద్, ఆగస్టు 14 (మన సాక్షి గొంతుక))అప్ప జంక్షన్%–%మన్నెగూడ బీజాపూర్ జాతీయ రహదారి పనుల పురోగతిని ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ రహదారి ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావుతో సమావేశమై, జరుగుతున్న పనుల ప్రగతి, నాణ్యత ప్రమాణాలు, సమయపాలనపై సమీక్షించారు. రహదారి ఇరువైపులా ఉన్న మర్రి చెట్ల సమస్యపై హరిత న్యాయస్థానంలో ఉన్న కేసు విషయమై కూడా చర్చించారు. పనులు వేగంగా కొనసాగించి నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# విద్యార్థులకు కార్డులు, టైబెల్టులు పంపిణీ



కేశంపేట, ఆగస్టు 14 (మన సాక్షి గొంతుక)కేశంపేట మండలం దత్తాయపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఫోటో గుర్తింపు కార్డులు, టైబెల్టులు, షూస్‌ను గ్రామ యువకులు మామిడిపల్లి భాస్కర్, కానుగుల రవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం పాల్గొన్నారు. దాతలను కేశంపేట మండల విద్యాశాఖ తరపున సన్మానించారు. దాతల స్ఫూర్తిదాయక సేవలను ప్రశంసిస్తూ ఎంఈఓ, ఇలాంటి ప్రోత్సాహక చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. మీలాంటి వారి వల్ల మరింత మంది ముందుకు వచ్చి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు శివ, శ్రీశైలం, శ్రీ వేణులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగన్వాడి సిబ్బంది జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు సత్తయ్య, వెంకటేష్ కుమార్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుని కలిసిన శంకర్‌పల్లి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి) శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు అయ్యప్ప రెడ్డిగూడ కాలనీకి చెందిన బిజెపి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గురువారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిని ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు తెలిపినట్టు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, మండల అధ్యక్షురాలు లీలావతి భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, నాయకులు రాజేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపికైన మల్యాల ఎఎస్సై కృష్ణ కుమార్

మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్సై రుద్ర కృష్ణ కుమార్ ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యాడు. జిల్లా లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి చేతుల మీదుగా మెడల్ అందుకోనున్నారు. రుద్ర కృష్ణ కుమార్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2017 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది 2021 నుండి ఎ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకం కు ఎంపికయ్యాడు. పోలీస్ శాఖలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 36 సంవత్సరాలుగా అంకిత భావంతో సేవలు అందించినందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయిన కృష్ణ కుమార్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు పలువురు అభినందించారు.



# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... పాండురంగారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 14రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... కప్పటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో....సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు మండల అధికార ప్రథినిది ఎగ్గిడి క్రిష్ణ కురుమ 45 వ జన్మదినాన్ని పురస్కరించుకొని అందుగుల సత్యనారాయణ ఆద్వర్యంలో పెద్దమ్మ దేవాలయం ఏ ఎన్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటిపాండురంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సభావట్ గణేష్ నాయక్, ఉండెల్లి బాబూరావు,ఏకులమహేందర్,నర్సింహశాలివాహన,గోలాల్,యాదగిరి,శ్రీ కాంత్,యాదయ్య,సాయులు కాంగ్రెస్ నాయకులుతో పాటు పార్టీలకు అతీతంగా ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ హర్షిత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.


మనసాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 విజయభాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ హర్షిత స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు విద్యార్థి విద్యార్థుల చేత ఈ వేడుకలు పిల్లల మూర్తిమత్వ భావాలను పెంచడానికి సృజనాత్మకత తో పాటు ఇటువంటి కార్యక్రమాలు వేడుకలు పిల్లలను అలవారికతో సమూహంగా కావడానికి మంచి ఒక వేదిక అని ప్రిన్సిపల్ శ్వేతా రాణి డైరెక్టర్ రాజశేఖర్ అలాగే ఇతర ఉపాధ్యాయులు అన్నారు.

# అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ



మనసాక్షి గొంతుకగద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 విజయభాస్కర్కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయని రాజోలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దస్తగిరి అన్నారు. గురువారం రాజోలి రైతు వేదికలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్మోహన్, ఆర్ ఐ మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ హాసన్, యూత్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్, ఎస్సీ సెల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు లేక రైతులు ఇబ్బందులు



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకల్ గ్రామ పశువుల దావఖానా నిర్వహణ లేమితో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ప్రభుత్వం నిర్మించిన భవనం మామూలు స్థితిలో ఉన్నప్పటికీ, వినియోగం లేకపోవడంతో పాడైపోతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ శాశ్వత వైద్యుడు లేడు. రైతులు,పశుపోషకులు పశువులకు చికిత్స కోసం సమీపంలోని ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. అప్పుడప్పుడు వైద్యుడు ఫోన్ చేస్తే వచ్చి వెళ్లిపోతున్నా,భవనంలో నిరంతర వైద్య సేవలు లేవు. దావఖానా ప్రాంగణంలో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి పరిశుభ్రత కోల్పోయింది. భవనం పైకప్పు స్లాబ్ కూడా దెబ్బతిని ఎప్పుడైనా ప్రమాదకర స్థితి ఏర్పడే అవకాశం ఉంది.

## మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి జయంతి వేడుకలను జయప్రదం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 14 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యాయంలో మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాలు సికింద్రాబాద్ న్యూ బోయగూ డా ముదిరాజ్ భవన్ ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనుచున్నారు ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కాసాని వీరేష్ ముదిరాజ్ అధ్యయనంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డలు కృష్ణ స్వామి ముదిరాజ్ అభిమానులు కుటుంబ సభ్యులు విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము కృష్ణస్వామి ముదిరాజ్ కమ్యూనిటీ అధ్యక్షులు దివాకర్ ముదిరాజ్ ఆంజనేయులు ముదిరాజ్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ దొడ్ల సదానంద ముదిరాజ్ టి సురేందర్ శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము అని వెంకటేశ్వర్ ముదిరాజ్ కోరారు.



## భారీ వర్షాల వలన అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించిన. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ ) ప్రజలు నిరంతర వర్షాల దృష్ట్యా భారీ వర్షాలు వస్తే, అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఆమె హాలియా 17 వ మైలు రాయి వద్ద, అలాగే 42 వ మైలు రాయి దేవులపల్లి వద్ద నాగార్జున సాగర్ ఎడమకాలువ ఎస్కేప్ ఛానెల్స్ ను పరిశీలించారు.

అత్యవసర పరిస్థితులలో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,తక్షణమే నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా స్ట్రీమ్ కు పంపించాలన్నారు.

## 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప



మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 విజయ్ భాస్కర్108 అంబులెన్స్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మరియు జిల్లా ప్రజలకు సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప అన్నారు గురువారం రోజు ఆసుపత్రి యందు ఉన్న 108 అంబులెన్స్ ను తనిఖీ చేశారు వీధిలో భాగంగా మెడికల్ ఎక్విప్మెంట్ అన్ని ఎలా పనిచేస్తున్నాయి అనే దానిపైన ఒక్కొక్క మెడికల్ ఎక్విప్మెంట్ ని చెక్ చేయడం జరిగింది మల్టీ ఛానల్ మానిటర్ మరియు బిపి ఆపరేటర్ మరియు లారింజస్కోప్ థర్మామీటర్ సికాలర్ ఏఈడి మిషన్ మరికొన్ని పరికరాలను వాటి పనితీరు పరిశీలించడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా 108 అంబులెన్సు సిబ్బంది అప్రమత్తంగా ఉండి జిల్లా ప్రజలకు సేవలు అందించాల్సిందిగా ఆదేశించారుఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి మరియు 108 డిస్టిక్ కోఆర్డినేటర్ డి రత్నమయ్య డిస్టిక్ డాటా మేనేజర్ రామాంజనేయులు సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నర్సింలు మరియు పైలట్ ఈదన్న పాల్గొనడం జరిగింది

## ఇందిరమ్మ ఇళ్ళు ను సందర్శించిన

తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ మూడవత్ చైతన్య కుమార్ చౌవాన్.



మాన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగా రెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంతిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండా లో 45 ఇందిరమ్మ ఇళ్ళ పైలేట్ లో భాగంగా నిర్మాణ దశలో ఉన్నా ఇళ్ళు ను తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీరింగ్ మూడవత్ చైతన్య కుమార్ చౌవాన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నమూనా 400 స్కోర్ ఫ్లిట్ తగ్గకుండా, 600స్కోర్ ఫ్లిట్ పెరగకుండా ఇళ్లను నిర్మిచుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎక్కువ రేట్లతో ఉన్నా సామగ్రి వాడితే నిర్మాణ దశలో ఆగిపోతాయనిన్నారు. ఇప్పటి వరకు 10ఇళ్ళు స్లాబ్ లెవల్, 35 బేస్ మెంట్ లెవల్ నిర్మాణంలో ఉన్నాయని కూడా అన్నారు. ఈ నెల చివరి కెల్లా ఇళ్లను నిర్మాణం పూర్తి చేస్తే, గృహ ప్రవేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీసుకొస్తానని హామినిచ్చారు. వారి వెంట హౌసింగ్ పి. డి. రాజ్ కుమార్, డి. ఈ. నాగేందర్, ఏ. ఈ. గోపి, గ్రామ కార్యదర్శి నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ మునినాయక్, నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్, బాలచందర్ నాయక్,రంగసాయి, బాలు నాయక్ మరియు లబ్ధిదారులు ఉన్నారు.



## కెపిఎస్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మన సాక్షి గొంతుక కోరుట్ల, ఆగస్టు 14 :కెపిఎస్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి భావంతో, ఉత్సాహంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, రాధ వేషధారణలో పాల్గొని, మధుర వాతావరణాన్ని గుర్తు చేశారు. వేడుకలో ప్రధాన ఆకర్షణ "ఉట్టి" (కుండ పగల గొట్టడం) కార్యక్రమం. చిన్ని కృష్ణ వేషధారణలో ఉన్న విద్యార్థులు తాడుకు కట్టిన కుండను పగలగొట్టి, శ్రీకృష్ణుడి బాల లీలను ప్రతిబింబించారు. ఈ సందర్భం ఆనందం, ఐకమత్యాన్ని పాఠశాల అంతటా విస్తరించింది. కార్యక్రమం చివరలో హర్షధ్వానాలు, ఆశీర్వచనాలతో వేడుక ముగిసింది. ఈ పవిత్రమైన వేడుక అందరికీ మరపురాని జ్ఞాపకాలను అందించిందని కెపిఎస్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహాన్ని పరిశీలించిన గౌడ సంఘం మండల అధ్యక్షుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల సైదుల్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు అయితగోని వెంకటేశం గౌడ్ ప్రధాన కార్యదర్శి రావుల సైదులు గౌడ్ పరిశీలించారు, వారు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, గుర్రంపూడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషదగిన విషయమని, మండల గౌడ సంఘం నాయకులు గౌడ సంఘం గ్రామస్తులు సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గౌడ సంఘం కులస్తుల సహకారంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషమని వారు తెలిపారు. ఈ నెల 18న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉండగా ఏర్పాట్లు దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. అయితగోని వెంకటేశం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గౌడ సంఘం నాయకులు ముందుకొచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆయన అన్నారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడవాలన్నదే తమ అభిమతని ఆయన అన్నారు.

## మధిరలో ఆర్యవైశ్య అపరకర్మల భవనం కొరకు విజ్ఞాపన



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో ఆర్యవైశ్యుల తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భట్టి విక్రమార్కతో ఆర్యవైశ్యుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంతో మంది పేద ఆర్యవైశ్యులు గుమస్తాలుగాను,చిన్న హొటల్స్ నడుపుకుంటూ,రిక్షావారు గాను, దినసరి కూలీలు గాను జీవనం సాగిస్తూ సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ వారి కుటుంబాలలో ఎవరైనా చనిపోయినట్లయితే అద్దె ఇంటి యజమానులు పార్థివదేహాన్ని తమ ఇంటికి తీసుకురానివ్వని కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. మల్లు భట్టి వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ను స్థలం కేటాయింపు కొరకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి,పట్టణ సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్,ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి),పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల వెంకట రమణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు,మాజీ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుంచం కృష్ణారావు,మండల ప్రధాన కార్యదర్శి చెడే రామకోటేశ్వరరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి వంగవేటి రాజశేఖర్, కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు,బవిరిశెట్టి సాంబశివరావు,యర్రా లక్ష్మణరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహకారం

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు 39,41వ డివిజన్ లో కురిసిన భారీ వర్షాల కారణంగా కాశి కుంట ఉన్న బొంబాయి క్వార్టర్స్ లో నివసిస్తున్న పసునూరి బుచ్చమ్మ అనే మహిళ తన ఇంట్లో కి నీరు చేరి కదలలేని పరిస్థితి లో ఉండి మరణించడం జరిగింది. ఉదయం మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఎంజేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,టీ9 న్యూస్ ఛానల్ సీఈఓ జిల్లా రమేష్ బాబు వారిని పరామర్శించి తన వంతు బాధ్యత గా 25 కేజీ ల బియ్యం,ఖర్చులకు గాను 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇది చూసిన పలువురు జిల్లా రమేష్ బాబును అభినందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహాజన జర్నలిస్ట్ ఫోరం (ఎం జె ఎఫ్) రాష్ట్ర నాయకులు



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన పిన్నింటి. దేవేందర్ రావు– జ్యోతి దంపతుల ఏకైక కుమారుడు శ్రీనాథ్ రావు – నవ్య ల వివాహం బొల్లికుంట వాగ్దేవి కళాశాల వద్ద ఉన్న వసంత గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జోగుల కుమార్ రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యుడు బండి సుధాకర్ గౌడ్,పంతిని గ్రామ మాజీ సర్పంచ్ తక్కలపల్లి పూర్ణచంద్రరావు,మాజీ ఉపసర్పంచ్ బండి మహేందర్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన విందు అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం తుర్కపల్లి స్టేజి సమీపంలో నల్గొండ దేవరకొండ ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం జరిగి న రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్లిస్టు మృతి చెందారు. అనుముల మండలం మారేపల్లి కి చెందిన గణపతి వెంకన్న(42) మక్కపల్లి లో జరిగిన బొడ్రాయి వేడుకలకు హాజరై తిరిగి మోటార్ సైకిల్ పై వస్తుండగా ఎదురుగా వస్తున్న గేదెను ఢీకొని పడిపోయాడు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.

## వానొస్తే వాగొస్తుంది వాగొస్తే వొణుకొస్తుంది






కొందుర్గు, ఆగస్టు 13(మన సాక్షి గొంతుక )కొద్దిపాటి వానకే గంగన్నగూడ, చెరుకుపల్లి, విశ్వనాథపురం గ్రామాల ప్రజలు వాగు ముప్పులో బ్రతుకుతున్నారని బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామాలకు వెళ్లే దారిలో వాగుపై ఉన్న బ్రిడ్జి చిన్నదిగా ఉండటంతో, వర్షం పడిన ప్రతిసారి వాగు నీరు బ్రిడ్జిపై నుంచి పొంగిపొర్లుతుందని, బయట పనుల కోసం వెళ్లిన ప్రజలు ఇళ్లకు చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాల వలన బ్రిడ్జిపై రోడ్డు కొట్టుకుపోవడం, రాకపోకలు నిలిచిపోవడం,సాధారణమైందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాటు ఈ సమస్యను విస్మరించిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సంవత్సరం మార్చిలో ఎమ్మెల్యే భూమి పూజ చేసినా పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. "బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే తప్ప మూడు గ్రామాల ప్రజల వాగు కష్టాలు తగ్గవు. వెంటనే పనులు ప్రారంభించి ప్రజలకు ఉపశమనం కల్పించాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీసీ కెమెరాల ఆధారంగా దొంగను పట్టుకున్న పోలీసులు




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్,ఆగష్టు 14. బొక్కలగుట్ట గ్రామసమీపంలో గల అడవిలో జంతువుల కదలికలను గుర్తించేందుకు గాను అటవీశాఖ అధికారులు గత నెలలో కెమెరాలను అడవిలోని చెట్లకు అమర్చి తద్వారా జంతువుల కదలికలను గుర్తిస్తామని ఆలా అడవిలో చెట్లకు అమర్చిన రెండు కెమెరాలను గత నెలలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారని రెండు కెమెరాల విలువ సుమారుగా 40,000/- వేల రూపాయల వరకు ఉంటుందని బీట్ అధికారి మోటాపలుకుల శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా బొక్కలగుట్ట గ్రామంలో గల పలు సీసీ కెమెరాలను క్షుణ్ణ%శీ%గా పరిశీలించగా సీసీ కెమెరాల పుటేజీలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనపడగా, ఎస్సై ఆదేశాల మేరకు కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అతనికోసం గాలించి దొంగ సంద్ర రవీందర్ ని చాకచక్యంగా పట్టుకొని, అతని వద్ద నుండి దొంగలించబడిన రెండు కెమెరాలను స్వాధీనం చేసుకోని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ ఎస్సై రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీ సీ కెమెరా పుటేజీ ఆధారంగా దొంగను పట్టుకున్నా కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును ఎస్సై రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు.

## దేశంలో బిజెపి నియంత పాలన,ప్రజాస్వామ్యంపై దాడి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ ఖమ్మం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలు, ప్రజలకు ఓటరు జాబితా సాఫ్ట్ కాపీ అందుబాటులో ఉంచాలని అడిగినందుకు ఆయనపై పోలీసు కేసులు నమోదు చేస్తున్నారని అందుకు నిరసనగా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏఐసిసి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బతికి ఉన్నవారిని చనిపోయినట్లుగా, ఉన్న ఓటర్లను లేనట్లుగా చూపిన ఓటరు లిస్ట్ పై సమగ్ర దర్యాప్తు జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి పార్టీ నేతలు కొవ్వొత్తులతో జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.